క్లుప్తంగా

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి : మండలంలోని బాల్నేపల్లి గ్రామంలో గల భక్తాంజనేయస్వామి ఆలయం , చిట్యాల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు యడవల్లి కిరణ్‌కుమార్ శర్మ వేదమంత్రాలతో పూజలు జరిపారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం ఎస్‌ఐ నరేష్‌కు సన్మానం



త్రిపురారంలో ఎస్‌ఐ నరేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

త్రిపురారం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న త్రిపురారం ఎస్‌ఐ కైగూరి నరేష్‌ను శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రతి పోలీసు శాంతిభద్రతల పరిరక్షణకు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాలియాకు తరలిన కెనరా బ్యాంకు



లారీలలో తరలిస్తున్న డాక్యుమెంట్లు, సామగ్రి

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ కెనరా బ్యాంకును హాలియాకు తరలించారు. గత నలభై ఐదేళ్లుగా సాగర్‌లో కెనరా బ్యాంకు వినియోగదారులకు సేవలు అందిస్తోంది. రూ.100 కోట్ల టర్నోవర్ కలిగి ఉండి వ్యవసాయదారులు, వ్యాపారులకు సంబంధించి 15వేల ఖాతాలు ఉన్నాయి. బ్యాంకును తరలించవద్దని స్థానికులు ఎన్నిసార్లు ధర్నాలు చేసినా ఆపకుండా శనివారం సామగ్రిని లారీలలో తరలించారు.

పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

త్రిపురారం : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో గడప గడపకూ తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వీధులు, మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పాలన కుంటుపడిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం నిత్యం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, యాదయ్య, రాములమ్మ, లింగమ్మ, మొగులమ్మ, యాదగిరి, రవి, సలీం తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం



క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న బంటు రమేష్

మిర్యాలగూడ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ నాయకుడు బంటు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో అశోక్ రాథోడ్, కోళ్ల రవి, బంటు సతీష్, నాగరాజు, కోళ్ల శేఖర్, బంటు శివ, గిరి, ప్రసాద్, నవీన్‌కుమార్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

భవనాలు ప్రారంభించరూ



జప్తీవీరప్పగూడెంలో నిరుపయోగంగా పంచాయతీ, పల్లె దవాఖానా భవనాలు

- నిరుపయోగంగా పంచాయతీ, పల్లె దవాఖాన భవనాలు
- ప్రభుత్వం మారడంతో రెండేళ్లుగా పెండింగ్
- ప్రారంభించి వినియోగంలోకి తేవాలని కోరుతున్న ప్రజలు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని జప్తీవీరప్పగూడెంలో నిర్మించిన పంచాయతీ, పల్లెదవాఖానా భవనాలు ప్రాంభించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ భవనానికి రూ.20లక్షలు, పల్లె దవాఖానా భవనానికి మరో రూ.20లక్షలు వెచ్చించి పనులు ప్రారంభించారు. పనులు పూర్తయి రెండేళ్లు అవుతన్నా ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఈ భనాలను ప్రారంభించలేదు. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ శిలాఫలాకాన్ని మార్చి మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే కావడంతో తిరిగి ఆయా భవనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించేందుకు 2024 జనవరి 30న ప్రారంభం అంటూ శిలాఫలకాన్ని మరోసారి ఏర్పాటు చేశారు. అయినా ఇప్పటి వరకు కూడా గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవాఖానా ప్రారంభం కాకపోవడంతో ఆయా భవనాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని స్థానికు పేర్కొంటున్నారు.

భవనాలు వెంటనే ప్రారంభించాలి

రెండేళ్లుగా గ్రామ పంచాయితీ భవనం, పల్లె దవఖానాల భవనాలు పూర్తయి ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి భవనాలను ప్రారంభించాలి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిరుపయోగంగా ఉండడంతో దవాఖానా కోసం ప్రజలు ఇబ్బందుల పడుతున్నారు.

– నారబత్తుల ఉదయ్, జప్తివీరప్పగూడెం

ఎత్తిపోతల పనుల పరిశీలన

- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సమీపంలో గల కృష్ణానది తీరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల పనులను, టెయిల్‌పాండ్ నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పనులను వేగవంతంగా చేయాలన్నారు. అనంతరం బాల్నేపల్లి, చిట్యాల గ్రామాల్లో భక్తాంజనేయస్వామి, పండుగల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలునాయక్, పాండునాయక్, బంగారు నాయక్, నక్క వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఉపాధ్యాయులుఅంకితభావంతో పనిచేయాలి

మిర్యాలగూడ : ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఉత్తమ మండల విద్యాధికారిగా అవార్డు అందుకున్న దామరచర్ల ఎంఈఓ బాలాజీనాయక్‌ను శనివారం పట్టణంలోని తన నివాసంలో టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతీలాల్‌నాయక్‌తో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు బాలునాయక్, వెంకన్న, రవినాయక్, ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, గౌతమ్‌నాయక్, నాగమణి, ఉపాధ్యాయులు బాణావత్ సైదులు, వస్రాం నాయక్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు, ప్రజలు

మిర్యాలగూడ అర్బన్ : సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ ఏఎస్‌ఐ మట్టయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులో మహిళా క్యాంటిన్ వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫోన్లకు వచ్చే తెలియని మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సులువుగా డబ్బులు సంపాదిచ్చొచని, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు ఇస్తామంటూ కొందరు మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పెడదొవ పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బిక్కునాయక్, సైదులు, రామయ్య, రాంజీనాయక్, నర్సయ్య, రామావతారం, మంగ్తానాయక్, జయరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ఆర్థికసాయం, బియ్యం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ పిట్టంపల్లి రామయ్య సతీమణి పిట్టంపల్లి కమలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో రామయ్యకు విశ్వబ్రాహ్మణ సేవా సైనిక్, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూ.25 వేలు, 25 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు. సంఘం నాయకులు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నభిమోజు నాగార్జునచారి, గడగోజు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, పోలోజు శ్రీనివాస్‌చారి, డాక్టర్ పగిడి గోవర్ధనాచారి, మట్టోజు వెంకటాచారి, కొండోజు మల్లికార్జునాచారి, చొల్లేటి మధనాచారి, పావనగండ్ల సత్యనారాయణచారి, దాసోజు కాంతాచారి, విశ్వనాధుల సైదాచారి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

హాలియా : మండలంలోని పంగవానికుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అల్వాల అడ్డరోడ్డులో నివాసం ఉంటున్న షేక్ మిన్నూల్లా గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీంతో బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం షేక్ మిన్నూల్లాను ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మనోధైర్యం కల్పించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, నాయకులు బుర్రి రాంరెడ్డి, దశరథ, శ్రీనివాస్‌రెడ్డి, కొండలు, జయంత్‌రెడ్డి, రవి, సీతయ్య, షేక్ ముస్తాఫా, వెంకట్‌రెడ్డి, రమేష్‌చారి, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

ఆర్గాన్ డొనేషన్ ఇంటర్నేషనల్ చైర్మన్‌కు సన్మానం



మిట్టపల్లి విజయభాస్కర్‌రావును సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : వాసవీ క్లబ్ ఆర్గాన్ డొనేషన్ ఇంటర్నేషనల్ చైర్మన్‌గా నియమకమైన మిట్టపల్లి విజయభాస్కర్‌రావును వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ పీఆర్‌ఓ కోటగిరి రామకృష్ణ, సూర్యాపేట డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ అన్నదానాల కంటే రక్తదానం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో కృష్ణ, శబరినాథ్, తాళ్లపల్లి రాము, లవకుమార్, శత్రయ్య, పాండురంగయ్య, శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్, కిశోర్, వేదశ్రీ,, శ్రీనివాస్, రామలింగయ్య, దిలీప్, వనిత, బాలమణి, నాగరాజు, గూడూరు శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చు



జాతీయ స్థాయి చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : కృషి, పట్టుదల ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలునాయక్ అన్నారు. జాతీయ చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం మిర్యాలగూడలోని హౌజింగ్ బోర్డులో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. చిత్రలేఖనం పోటీలో కె.లిఖిత, సీహెచ్ మోక్షిత్, బి.ఉజ్వల, కె.శ్రేనిక్ సాయి వేసిన చిత్రాలకు బంగారు పథకాలు రాగా మరో 20 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం



త్రిపురారంలో నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



వేంపాడు సబ్‌స్టేషన్

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని, అర్హులందరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌తో కలిసి అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 11,176 రేషన్ కార్డులు పంపిణీ చేశామని, అర్హత ఉన్న మిగిలిన వారిని గుర్తించి వారికి కూడా రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి శ్రీనివాస్, త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దనావత్ భాస్కర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు అంబటి సోమయ్య, మర్ల చంద్రారెడ్డి, కసిరెడ్డి నరేష్, అనుముల వెంకట్‌రెడ్డి, అలంపల్లి జానయ్య, అమరేందర్ రెడ్డి, రవీంద్ర చారి, తహసీల్దార్ ప్రమీలా, ఎంపీడీఓ విజయ కుమారి, ఆర్‌ఐ సైదులు, మహిళా అధ్యక్షురాలు పద్మ, హనుమయ్య, చాగంటి సత్యం , అంబటి రాము, గట్టు యాదగిరి పాల్గొన్నారు.

ప్రజాపాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నిడమనూరు : కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం జంగాలవారిగూడెంలో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రానికి, రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గుంటిపల్లి ఆవాస గ్రామమైన జంగాలవారిగూడెంలో రెండో విడత ఇందిరమ్మ పథకంలో పూర్తిస్థాయిలో ఇళ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎడవెల్లి వల్లభారెడ్డి, మేరెడ్డి వివేక్ కృష్ణ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, మాట్టారెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, డీలర్ సైదచారి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మల్లయ్య, మండల నాయకులు చెర్క శ్రీను, మేరెడ్డి వెంకటరమణ, కార్యదర్శి అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు వేంపాడు సబ్‌స్టేషన్ ప్రారంభం

నిడమనూరు : మండలంలోని వేంపాడు గ్రామంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించున్నారు. వేంపాడు సబ్‌స్టేషన్ నిర్మాణంతో నాన్ ఆయకట్టు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య పరిష్కారం కానుంది. సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలో వేంపాడు, గగినపల్లివారిగూడెం, కుమ్మరిగూడెం, పార్వతీపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగవుతోంది. ముప్పారం సబ్‌స్టేషన్‌పై భారం తగ్గుతుంది. సబ్‌స్టేషన్ పరిధిలో ఎల్–3, 4 ఆర్–3 ఎత్తిపోతల పథకాలు ఉండటంతో మెరుగైన విద్యుత్ సరఫరాతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఏఈ శరత్‌కుమార్ తెలిపారు.

నేడు పద్యనాటకాల సంపుటి ఆవిష్కరణ

మిర్యాలగూడ : ప్రముఖ సినీ రచనా విమర్శకుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పురుషోత్తమాచార్యులు రచించిన 'ప్రణయ సౌరభం, చారిత్రిక వైభవం' రెండు పద్యనాటకాల సంపుటిని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచందర్‌రావు, పులి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శకంర్ నాయక్, రిటైర్డ్ ఐఏఎస్ నందివెలుగు ముక్తేశ్వర్ రావు, రచయిత సంగనభట్ల నర్సయ్యతోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున నగర్ యాదవ భవనంలో వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నాగార్జుననగర్ యాదవ భవనంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు గుడిపాటి కోటయ్య, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గంగుల భిక్షం, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సర్నాల వెంకయ్యయాదవ్, చిమట మధార్, పొదిల వెంకన్న, జంగా లక్ష్మణ్‌యాదవ్, రాము, నవీన్, శివప్రసాద్, అంజి, లలిత, నళిని, మహేశ్వరి, స్వప్న, మంగ, వివేక్, హర్షిత, కావ్య, గణేష్, తదితరులున్నారు.

పెద్దవూర : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో డప్పువాయిద్యాలతో బాణసంచా కాల్చుతూ యాదవులు ర్యాలీ నిర్వహించారు. వెల్మగూడెం, గర్నెకుంట, ఊట్లపల్లి, పులిచర్ల, తెప్పలమడుగు, లింగంపల్లి, తుంగతుర్తి, చలకుర్తి తదితర గ్రామాల్లో ఉట్లను కొట్టారు. కుల, మతాలకు అతీతంగా చిన్నారులను చిన్ని కృష్ణుడు, రాధా వేషధారణలో ప్రత్యేకంగా అలంకరించారు.

ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి శ్రీకృష్ణుడి విగ్రహం అందజేత

హాలియా : శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డికి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందజేశారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబుసాయి పేట గ్రామంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ మువ్వా వేణు గోపాల స్వామి ఆలయంలో యాదవ కులస్తులు ఉట్ల పండుగను వైభవంగా నిర్వహించారు.



త్రిపురారం : బాబుసాయిపేటలోని శ్రీ మువ్వా వేణుగోపాల స్వామి ఆలయం వేడుకల్లో పాల్గొన్న యాదవులు



పెద్దవూరలో గోపికల వేషధారణలో చిన్నారులు



పెద్దవూరలో ర్యాలీ నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



మాదగోని ఈశ్వర్ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని ఇందరమ్మ కాలనీ శివారులో యువకుడు శనివారం రాత్రి అనుమానస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరమ్మ కాలనీకి చెందిన మాదగోని సత్యనారాయణ, నాగమణి దంపతుల కుమారుడు ఈశ్వర్(19) ఇంటర్ పూర్తి చేశాడు. కొద్దిరోజులుగా తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్న ఈశ్వర్ శనివారం రాత్రి తన స్నేహితుడి ద్విచక్ర వాహనం తీసుకుని ఇందిరమ్మ కాలనీకి వెళ్లాడు. రాత్రి 7గంటల సమయంలో తన తండ్రితో ఫోన్‌లో మాట్లాడిన ఈశ్వర్ రాత్రి కాలనీలో రోడ్డుపై శవమై కనిపించాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వన్ టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు మోతీరాం, సోమనర్సయ్య, పీఎస్‌డీ ప్రసాద్ వివరాలు సేకరించారు. డీఎస్పీ కె. రాజశేఖరరాజు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈశ్వర్ మెడ భాగంలో తీవ్రగాయాలు ఉండటంతో అతడిది హత్యా..? లేక రోడ్డు ప్రమాదామా..? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని దీక్ష

మిర్యాలగూడ : దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బహుజన్ ముక్తి పార్టీ నాయకులు శనివారం గ్రామంలో ఒకరోజు రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరశాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇర్కిగూడెం గ్రామపంచాయతీ సిబ్బందికి ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని పేదలకు సంక్షేమ పథకాలను అందించి నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నబోయిన వెంకటనర్సమ్మ, ధీరావత్ బుజ్జి, ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవరకొండలో పింఛన్‌దారుల మహాసభ

కొండమల్లేపల్లి : వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, అన్ని రకాల చేయూత పింఛన్లను రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆదివారం దేవరకొండలో వికలాంగుల, చేయూత పింఛన్‌దారుల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ తెలిపారు. శనివారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎదుళ్ల ఎల్లయ్యమాదిగ, శ్రీనివాస్, ప్రసాద్‌మాదిగ, బన్ని, జాను, బాలకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

- డిండికి తగ్గిన వరద



డిండి : ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో దుందుబి వాగు ద్వారా డిండి ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద ప్రవాహం శనివారం తగ్గింది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 8 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని ఇరిగేషన్ ఏఈ పరమేష్ తెలిపారు.